# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

మంగళవారం 19-08-2025 పేజీలు : 10


## ప్రజా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి):** ప్రజా యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా యోధుడు"సర్దార్ సర్వాయి పాపన్న నిజమైన ప్రజా యోధుడు అని, కుల, మత, వర్గ భేదాలు లేకుండా అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నడికూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పరకాల రూరల్ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సంఘాల జాతీయ నాయకులు సోదా రామకృష్ణ,గౌడ సంఘ నాయకులు బుర్ర రాజమౌళి గౌడ్, చిర్రా సతీష్ గౌడ్, రామూర్తి గౌడ్, మార్క బిక్షపతి గౌడ్, హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప,లక్నవరం పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం

- టూరిజం హబ్ గా ములుగు జిల్లా - ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి
- పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి సిఎం ప్రత్యేక చొరవ
- పంచాయితీరాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** రామప్ప,లక్నవరం పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ, రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని ప్రథమస్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని పంచాయితీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామంలో రూ.37 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఎకో ఎత్నిక్ విలేజ్, డెవలప్మెంట్ వర్క్స్ కు ఫౌండేషన్ స్టోన్ ను మంత్రి సీతక్క,రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లా డుతూ..ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాల లో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నానని...

మిగతా 5లో...

## యూరియా అమ్మకాలపై నిరంతర పర్యవేక్షణ జరగాలి

### యూరియా పంపిణీలో కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** యూరియా అమ్మకాలపై నిరంతర పర్యవేక్షణ జరగాలని యూరియా పంపిణీలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సీఎస్ రామ కృష్ణారావు, కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ డా గోపి లతో కలిసి యూరియా అమ్మకాలు, సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సిపిలు, ఎస్పిలు, వ్యవసాయ అధికారులతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మిగతా 3లో...

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలువాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల, ఆగస్టు 18, (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకుతున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పరకాల పట్టణ, మండలం, నడికూడ, దామెర, ఆత్మకూరు మండల సమన్వయ కమిటీ సభ్యుల సమావేశాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వారం గ్రామాలలో సమావేశాలు నిర్వహించాలని, గ్రామంలో ఉన్న రాజకీయ పరిస్థితులపై సమీక్షించారు. సమావేశంలో గత ప్రభుత్వ వైఫల్యాలు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించాలన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకుతున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల



సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, త్వరలోనే పార్టీలో చేరికలు ఉంటాయని అన్నారు.

# సర్దార్ పాపన్న జీవితాన్ని నేటి ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలి

**సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)**
సర్దార్ పాపన్న జీవితాన్ని నేటి ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, అధికారులు, గౌడ సంఘం నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోపిడి వ్యవస్థకు ఎదురుతిరిగి పోరాడిన గొప్ప యుద్ధ వీరుడని కొనియాడారు. దోపిడి, భూస్వాముల, పెత్తం దారి వ్యవస్థకు ఎదురొడ్డి పోరాడిన ఉద్యమ కారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 17 వ శతాబ్దంలోనే దోపిడి, భూస్వాముల పెత్తం దారి వ్యవస్థకు ఎదురు తిరిగిన గొప్ప బహుజన విప్లవకారుడు అన్నారు. గౌడ కుటుంబంలో పుట్టి వివిధ కులాలకు చెందిన 12 మంది స్నేహితులతో సైన్యాన్ని స్థాపించి 12 మంది నుండి 12 వేల




మంది సైనికులను తయారు చేసి గోల్కొండ కోటపై యుద్ధం చేసి గోల్కొండ కోటలో జెండా ఎగరేసిన గొప్పవీరుడని అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన శుభాశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, గౌడ సంగం జిల్లా అధ్యక్షులు పభాకర్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, గౌడ వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ జయంతి ఉత్సవాలు

**- సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని గుండ గాని మధుసూదన్**



**మరిపెడ,ఆగస్టు18(ప్రజాజ్యోతి)**
మరిపెడ మండలం గుండెపూడి గ్రామం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గుండా గాని మధుసూదన్ మాట్లాడుతూ,సర్వాయి పాపన్న గౌడ్ ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి,బలుగు బలహీన వర్గాల బహుజనుల హక్కుల కోసం పోరాటం ఆయన తెలియజేశారు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న రఘునాథపాలెం గ్రామం నుండి మొదలుకొని,తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల వరకు తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ, పాపన్న గౌడ్ మహారాజు దాదాపు 20 కోటలనూ నిర్మించాలని తెలియజేశారు,12 మందితో మొదలుపెట్టిన తన సైన్యం ఒక గెరిల్లా సైన్యం లాగా 12,000 మందితో విస్తరింప చేశాడని తెలియజేశారు,సర్వాయి పాపన్న లాంటి రాజుల్ని మనం ఈరోజుల్లో ఎంతో స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన గుర్తు చేశారు. ఈ సమాజంలో ఎంతోమంది పుడుతూ ఉంటారు చనిపోతూ ఉంటారు కానీ పాపన్నలాంటి మహానుభావుల్ని ప్రతి సంవత్సరం మనం ఘనంగా జయంతి వర్ధంతిలను నిర్వహించి పాపనస్ఫూర్తితో నూతన బహుజన సమాజాన్ని నిర్మించాలని చెప్పేసి వారుతెలియజేశారు. ఈకార్యక్రమంలో కేజీ కేసు మండల నాయకులు రేఖ శ్రీనివాస్,గౌడ పెద్దలు సుధాకర్ గారు,గ్రామ పెద్ద గౌడ్,బోడపట్ల రవి గారు,కందాల రమేష్,రేఖ వెంకన్న బయ్య పిచ్చయ్య భయ్యా పాపారావు,రేఖ నరేష్ సోమగాని శ్రీనివాస్ గుండగాని యాదగిరి బోడపట్ల అశోక్,రేఖ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మ శ్రీధర్ రెడ్డిని పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : విజయ్ కుమార్

**నర్సంపేట/ప్రజాజ్యోతి**
మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్ రెడ్డిని పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్, నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో ఒక పత్రిక ప్రకటన ద్వారా వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు



పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టు కంకణాల సంతోష్ ని కులం పేరుతో దుర్భాషలాడిన మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడగు తుమ్మ శ్రీధర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద కేసు నమోదు అయినప్పటికీ నేటికీ అతనిని అరెస్టు చేయకపోవడం పోలీసు ఉన్నత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి అతనిని వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ద్వారా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ ఈరోజు డిమాండ్ చేశారు. ఒక దళిత జర్నలిస్ట్ అయిన కంకణాల సంతోష్ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూని యన్ ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విప్లవ సామాజిక ఉద్యమ నాయకుడు అయి న కంకణాల సంతోష్ కుమార్ ఎదుగుదలను ఓర్వలేక మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్ రెడ్డి అగ్రకుల దురహంకారంతో వాట్సప్ గ్రూపులలో ఒక దళిత జర్నలిస్టును దుర్భాషలాడుతూ పోస్టులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ శ్రీధర్ రెడ్డి పై సుబేదారి పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినప్పటికీ పోలీసు ఉన్నత అధికారులు వెంటనే తుమ్మ శ్రీధర్ రెడ్డిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పాలకుర్తి విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడారు.

# కురుమలు అన్నిరంగాల్లో రాణించాలి

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి**

**-కురుమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు కంచ రాములు**



**రఘునాథపల్లి, ఆగస్టు 18( ప్రజాజ్యోతి)**
కురుమ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో రాణించాలని జనగామ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కంచ రాములు పిలుపునిచ్చారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని కురుమ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశం పేర్ని రవి అధ్యక్షతన జరగగా, కంచ రాములు పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమ కులస్తులు పోటీ చేయాలని, వారి విజయానికి అందరం ఐక్యంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేతో మాట్లాడి కురుమ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో మిమ్మల్ని అన్ని రంగాల్లో ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు బొల్లం అజయ్, గాదె మహేందర్ రెడ్డి, గోరిగా రవి, లోనే శ్రవణ్ కుమార్, పెర్నె రవి, గుండా వెంకటయ్య, మల యాకయ్య, అనిల్, మహేందర్, కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న గ్రంథాలయ చైర్మన్

**మహాదేవపూర్. ఆగస్టు 18. ప్రజాజ్యోతి**




పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారిని సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు దర్శించుకున్నారు. ఆలయంలో స్వామి వారికి అభిషేకం అర్చన నిర్వహిం చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాల తో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదము అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మంగాని అశోక్ తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**- కొండా చరణ్ బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు**

**వెంకటాపురం,ఆగస్టు 18(ప్రజాజ్యోతి) :**




ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు సోమవారం పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో బిఎస్పి భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొని మాట్లాడుతూ..భారీ వర్షాల కారణంగా అనేక గ్రామాలు మునిగిపోయి రాకపోకల బంద్ అయ్యాయని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో కొన్ని గ్రామాలు రాకపోకలు బంద్ అయితే ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అనేక గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయని తెలిపారు. మండలం కేంద్రంలోని కంకల వాగు వద్ద వంతెన అసంపూర్ణంగా నిర్మించి వదిలిపెట్టడం వల్లనే ప్రజలు ఈ రకమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వంతెన నిర్మాణం కాని కారణంగా నాలుగు గ్రామాలకు రాకపోకలు బంద్ అవ్వడంతో ఆ గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ప్రజలు బలవుతున్నారని విమర్శించారు. కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు తమ వంతు బాధ్యతగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారానే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని,వెంకటాపురం మండల ప్రజలు బిఎస్పీని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్,నియోజకవర్గ కార్యదర్శి వెంకటాపురం మండల ఇన్చార్జి గుండెల మధు,వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్,పార్టీ కార్యదర్శి గుర్రాల విజయ్ కుమార్,కోశాధికారి చెన్నం మోహన్,బహుజన్ వాలంటీ ఫోర్స్ కన్వీనర్ ములకల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అమ్మకాలపై నిరంతర పర్యవేక్షణ జరగాలి

**యూరియా పంపిణీలో కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలి**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)**

యూరియా అమ్మకాలపై నిరంతర పర్యవేక్షణ జరగాలని యూరియా పంపిణీలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సీఎస్ రామ కృష్ణారావు, కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ డా గోపి లతో కలిసి యూరియా అమ్మకాలు, సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సిపిలు, ఎస్పిలు, వ్యవసాయ అధికారులతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయానికి కాకుండా ఇతర రంగాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజన్ ముందుగా ప్రారంభం కావడంతో పాటు అన్ని రకాల పంటలు ఒకేసారి సాగు చేయడం వల్ల యూరియా వినియోగం పెరిగి యూరియా అమ్మకాలు అధికంగా జరిగాయని తెలిపారు. మన రాష్ట్రానికి రావాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా తక్కువ వచ్చినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్లు ప్రతి రోజు పర్యవేక్షించాలని పేర్కొన్నారు.జిల్లాలో, మండలాల వారిగా ఉన్న యూరియా స్టాక్స్ గురించి పూర్తి నివేదిక ఇవ్వాలని తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ అనుమతితో మాత్రమే మండలాలకు యూరియా పంపిణీ చేయాలని తెలిపారు.వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిపి టాస్క్ ఫోర్స్ టీములను ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. యూరియా అక్రమ రవాణా చేస్తున్న వారిని గుర్తించి పోలీస్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. సరిహద్దు జిల్లాలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు.రైతులు క్యూ లైన్ లో నిలబడే జిల్లాలలో కలెక్టర్లు యూరియాకు సంబంధించిన నివేదిక పరిశీలించాలని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో ఏ పంటకు ఎంత యూరియా అవసరమో కనుక్కొని యూరియా కొరత లేకుండా చూడాలని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో యూరియా లభ్యత తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు తనకు మండల వారిగా స్టాకు వివరాలపై నివేదిక ఇవ్వాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సహకార సంగం, మార్క్ ఫెడ్, ప్రైవేటు డీలర్లు అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడితే పోలీస్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అధికంగా యూరియా కొనుగోలు చేసిన రైతుల వివరాలతో అధికంగా విక్రయించిన దుకాణాల జాబితా ఇవ్వాలని స్పష్టం చేశారు. అంతరాష్ట్ర సరిహద్దు కాళేశ్వరం వద్ద పటిష్ట పర్యవేక్షణ చేయాలని యూరియా ఇతర రాష్ట్రాల కు తరలించకుండా పటిష్టమైన తనిఖీలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఊరు వాడలలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**జనగామ (కొడకండ్ల) ఆగస్ట్ 18 (ప్రజాజ్యోతి) :**

నిజాం నవాబుకు వ్యతిరేకంగా బహుజన సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించడం కోసం పోరాడి గోలుకొండ కోటను ఏలిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు 375 వ జయంతి వేడుకలను మండలంలోని ఊరు వాడల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబంలో పుట్టి సహజ జీవితం గడుపుతున్న సందర్భంలో అప్పటి నైజాం పాలనలో జరుగుతున్న అరాచ కాలను సహించలేక మంగలి, కుమ్మరి, ముదిరాజ్, సాకలి, యాదవ్, దూదేకుల, బహుజన సామాజిక కులాల తో కలిసి, 25 కోటలను నిర్మించి గోలుకొండను ఏలిన మహనీయుడని ఆయన చేసిన సేవలను కొనియాడారు. పాపన్న ఆశయాల సాధనలో భాగంగా బహుజనులు రాజ్యాధికారం చేపట్టాలని ఆయన కోరారు. కొడకండ్ల సొసైటీ అధ్యక్షుడు దేశగాని శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మొగలు చక్రవర్తులకు వ్యతిరేకంగా పోరాడి 12 మంది సైనికులతో ప్రారంభించి 12,000 మంది సైనికులను ఏర్పరచుకొని 30 సంవత్సరాలకు పైగా పరిపాలన సాగించిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అందెయాకయ్య, రిటైర్డ్ హెచ్.యం జక్కుల ప్రభాకర్, దూలం సతీష్ గౌడ్, ఎయంసీ డైరెక్టర్ లు దేశగాని నాగరాజు గౌడ్, గిరగాని క్రాంతి కుమార్ గౌడ్, ఎమ్ఎస్పిఎస్ డైరెక్టర్ తండ రమేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు బాల్నె వెంకటేష్ గౌడ్, గౌడ సంఘం డైరెక్టర్లు, సభ్యులు, ఏడునూతుల గ్రామం లో బహుజన సామాజిక కులాల నాయకులు ఎలికట్టె శ్రీను గౌడ్ , దేశగాని సైదులు, పెద్ద వెంకన్న, ఎలికట్టె సోమన్న, ఎలికట్టె కిషన్, కుదురుపాక యాదయ్య, చెన్నై బోయిన వెంకన్న యాదవ్, మద్దెబోయిన నర్సయ్య యాదవ్, బోల్ల రాఘవులు, మురారీ శెట్టి అంజయ్య, ఎంఎ కలీమ్, రామవరం గ్రామం లో గౌడ సంఘం అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్, ఉపాధ్యక్షుడు గిరగాని యాకన్న గౌడ్ ,గిరగాని శివమూర్తి, బాల్నె చిన్న కొంరయ్య, బొమ్మ గాని కొంరయ్య, పూజారి కుమార్, నర్సింగపురంలో పనస శ్రీనివాస్, నూనెముంతల సోమనర్సయ్య, కప్పల శ్రీనివాస్, రంగు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఏ.ఎస్.పి

**వెంకటాపురం,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):**



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పోలీస్ స్టేషన్ ను సోమవారం ఏటూరునా గారం ఏ.ఎస్.పి శివ ఉపాధ్యాయ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పనితీరు,రికార్డులు,సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహిం చారు. మావోయిస్టుల కదిలికలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక పోలీసులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నుగురు వెంకటాపురం సిఐ ముత్యం రమేష్,ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు, ప్రొబేష నరీ ఎస్సై తిరుపతి రెడ్డి,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ

**మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి**

**రాయపర్తి ఆగస్టు 18 ప్రజా జ్యోతి**



టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వాటర్ క్యాన్లను ప్రజలకు పంపిణీ చేసిన ట్రస్ట్ అధినేత, బిల్లా సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి జన్మదిన సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ క్యా న్ లను పంపిణీ చేస్తున్నానని తెలిపారు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నిస్వార్థ రాజకీయాల నాయకురాలని, పాలకుర్తి నియోజకవర్గం లో తిరుగులేని శక్తిగా ఎదిగారని, ఎన్నో సేవా కార్యక్రమాలతో చేస్తూ, అందరి మన్ననలను పొందుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న ఝాన్సీ రెడ్డి నిండు నూరేళ్లతో సంతోషంగా ఉండాలని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని అన్నారు.

## రుద్ర ఫుడ్ కోర్ట్‌ను ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి

**రాయపర్తి, ఆగస్టు 18 ప్రజాజ్యోతి**



రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కు సమీపంలో వరంగల్ రోడ్డులో గల రుద్ర ఫుడ్ కోర్ట్ ను సోమవారం టిపిసిసి ఉపాధ్యక్షు రాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకముల ఫుడ్ ఐటమ్లతో అత్యంత రుచికరమైన పదార్థాలతో రాయపర్తి మండల కేంద్రంలో రుద్ర ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల ప్రజలు ఈ ఫుడ్ కోర్టును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు స్థానికులు లు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం..

**-కత్తి రమేష్ గౌడ్**

**బయ్యారం,ఆగస్టు 18 ప్రజాజ్యోతి**



భారత తొలి తెలుగు విప్లవ వీరుడు, మొదటి బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఈ సందర్భంగా జిల్లాలో పలువురు నాయకులు,బీసీ నేతలు ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేళ సోమవారం బయ్యారం గౌడ సంఘ నాయకులు కత్తి రమేష్ గౌడ్ సర్దార్ పాపన్న చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కత్తి రమేష్ మాట్లాడుతు సామాజిక సమానత్వం, బహుజనులకు రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శమని కొనియాడారు. తన పోరాటాలతో పాలకులను గడగడలాడించిన ఆ మహనీయుడని అన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారుల్లో సృజనాత్మకత పెరుగుతుంది

**భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలు ఎంతో గొప్పవి..**

**ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ బండారు రఘు**

**- చిన్నప్పటి నుంచే మంచి అలవాటు చేయడం విశేషం - ములుగు సీఐ దారం సురేష్**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారుల్లో సృజనాత్మకత ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రముఖ ఆధ్యాత్మకవేత్త, సామాజిక సమరసతా జిల్లా కన్వీనర్ బండారు రఘు, ములుగు సిఐ దారం సురేష్ అన్నారు.భిన్నత్వంలో ఏకత్వంలా ప్రజలు కలిసి మెలిసి జీవించడం కేవలం భారత దేశంలోనే కనిపిస్తోందని,మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ధర్మజాగరణ ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్స్‌లో బాలగోకులం కార్యక్రమం నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బిట్స్,సెయింట్ ఆంథోనీస్,సన్ రైజర్స్,శ్రీ అరవింద, లిటిల్ ఫ్లవర్,సాధన, బ్రాహ్మణి హై స్కూల్, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్,వెంకటాపూర్ లోని జోహార్ హైస్కూల్ లకు చెందిన సుమారు 800ల మంది చిన్నారులు శ్రీ కృష్ణుడు,గోపికల వేషధారణల నడుమ కార్యక్రమం జరిగింది.

ముఖ్య అతిథిగా హాజరైన బండారు రఘు మాట్లాడుతూ.. అదేవిధంగా ముఖ్యవక్తగా విచ్చేసిన సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ బండారు రఘు మాట్లాడుతూ.. భారతీయ విలువలు,సంస్కృతిని భవిష్యత్? తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. శ్రీకృష్ణుడి తత్వం తెలుసు కుంటే ప్రపంచంలో ఉన్నత స్థాయిల్లో వెలుగొందుతారని అన్నారు.మంచి,చెడుల మధ్యభేదాన్ని పిల్లలకు ఎప్పుడూ తెలుపుతూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు.సాంస్కృతిక ప్రదర్శనలతో క్రమశిక్షణ అలవడుతుందని,25 ఏళ్లు గా బాలగోకులం కార్యక్రమం నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు.ములుగు సిఐ సురేష్? మాట్లాడుతూ.. గోకుల అష్టమిని ఉత్తర భారతంలో ఎక్కువగా చూస్తామని,ప్రస్తుతం ములుగులో చిన్నారులు బుడిబుడి అడుగులు వేస్తూ శ్రీకృష్ణుడు,గోపికల వేష ధారణలతో కనిపించడం సంతోషంగా ఉందన్నారు. చదువుతోపాటు వివిధ అంశాల్లో చిన్నారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు,స్కూల్ యాజమాన్యాలను, కార్యక్రమ నిర్వాహకులను సీఐ అభినందిం చారు. విద్యార్థుల్లో మంచిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని స్పష్టం చేశారు. చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలల యజమానులను సిఐ శాలువాతో సన్మానించి వ్యాస మహర్షి పటం, భగవద్గీత పుస్తకాలను మెమోంటోగా అందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు కనుకల చంద్రా రెడ్డి,గౌతంకళాశాల డైరెక్టర్స్ అంబీర శ్రీకాంత్, ధనుంజయ్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ ఎండీ. జావీద్,కొలగాని రజినీకాంత్?,కందాల రమేష్?,పెట్టెం రాజు, కర్ర రాజేందర్? రెడ్డి,అక్కల సతీష్?,ముద్దం సంతోష్, గిరిగాని కవిత,సముద్రాల మధుసూదనాచార్యులు, సురేందర్? రెడ్డి,ధర్మజాగరణ సమితి సభ్యులు రామగిరి శ్రీనివాస్?,కొత్తపల్లి బాబు రావు,దేవనూరి జయ ప్రకాష్,ఇమ్మడి ఓదెలు,తోట తిరుపతి,సల్పాల శ్రీహరి, కుసుమ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల ఆగస్టు 18 ప్రజాజ్యోతి న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఎలాంటి రాజరిక వారసత్వం లేకుండా, అనగారిన వర్గాల ప్రజల నుంచి పుట్టిన ప్రజాపోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,సర్దార్ సర్వాయి పాపన్న ప్రజల్లో నుంచి పుట్టిన నిజమైన ప్రజా యోధుడు అని,తన యుద్ధ చాతుర్యంతో గోల్కొండ కోటప్ప జెండా నెత్తిన ప్రజల్లో నుంచి పుట్టిన తొలి తొలి చక్రవర్తిగా కుల, మత,వర్గ భేదాలు లేకుండా అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు అని అన్నారు.అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన పాపన్న స్ఫూర్తి చిరస్థాయి అని, ఆయన ధైర్యసాహసాలు ఈ రోజు కూడా మనందరికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు.పాపన్న ఆత్మస్ఫూర్తి ప్రజల్లో న్యాయం,సమానత్వం కోసం పోరాడే తపన కలిగించాలి" అన్నారు. పాపన్న స్ఫూర్తితో ప్రతి బహుజనుడు రాజకీయంగా ఎదగాలని సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవిందర్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపెల్లి వీరేశం, మండల ఉపాధ్యక్షులు మాధం కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శులు బండి రవి,పోన్నం సాంబయ్య,జిల్లా నాయకులు ఆడెపు సంపత్,మాజీ జిల్లా యూత్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, సీనియర్ నాయకులు దొంతుల శ్రీనివాస్, మండల బిసి సెల్ అధ్యక్షుడు తోడేటి కుమార్,బ్లాక్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య,మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్ మండల నాయకులు కుర్రె మల్లయ్య,ఆరెపల్లి తిరుపతి,దాసరి కుమార్,మద్దెల కుమార్,అల్లం ఓదెలు, గొల్లపల్లి వెంకటేశ్వర్లు,నానవేణ రాజు,నూనెటి రమేష్, నల్లబెల్లి మొండయ్య,పెరుమాండ్ల రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ సేవలు అభినందనీయం

## టిపిసిసి వైఎస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 18 ప్రజాజ్యోతి**

బిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ సేవలు అభినందనీయమని టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి తన కూతురు శివాని రెడ్డి స్మారకార్థం వాటర్ క్యాన్లు ఆమె దంపతులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి దంపతులు గత 15 సంవత్సరాలుగా తమ కూతురు శివాని పేరు పైన అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలకు సేవ చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. పేద ప్రజలకు సేవ చేయడం మంచి పరిణామంఅని నిరుపేదల సేవలోనే దైవత్వం ఉంటుందని ఆమె తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేసిన బిల్లా సుధీర్ రెడ్డి దంపతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ప్రజల మధ్యన ఉంటూ ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయమని ప్రజాసేవలోని దైవత్వం ఉందని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేసి ప్రజల దీవెన పొందశలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు

**టేకుమట్ల ఆగస్టు 18 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్ల యాదవ సంఘం మండల అధ్యక్షుడు మాదం కొమురయ్య జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో యాదవ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల నాయకులు గిరవెన భాస్కర్, గిరవేన కిరణ్,నూనేటి రమేష్,గొర్రె మేకల వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం ఓదేలుయాదవ్, గిరవేణి తిరుపతి యాదవ్,దాసరి కుమార్ యాదవ్, కుర్రే మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**టేకుమట్ల ఆగస్టు 18 ప్రజాజ్యోతి న్యూస్**

టేకుమట్ల మండల కేంద్రంలోబహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375 వ జయంతి వేడుకలను గౌడ సంఘంఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో గౌడ సంఘం నాయకులుసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సాధించిన ఘనతను గుర్తు చేసుకున్నారు.గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజల కోసం పోరాడిన నేతగా పేరుగాంచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు ఈనాటి సమాజానికి మార్గదర్శకాలు కావాలని,ఆయన చూపిన ధైర్యం, తెగువ,సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటంఅందరికీ ఆదర్శమని వారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు.మన పూర్వీకుల జీవన పద్ధతుల్ని,కృషిని ప్రతిబింబించే ఈ వృత్తులను మరువకుండా, తదుపరి తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల రామకృష్ణాగౌడ్, గుర్రపు నాగరాజుగౌడ్,బండి శ్రీనివాస్ గౌడ్,బొంగోని సురేష్ గౌడ్,బోల్లికొండ రాజయ్య,కోయల చిరంజీవి, బొంగోని తిరుపతి,బైర్ ఇంద్రసేన గౌడ్,మల్లికార్జున్ గౌడ్, మాదారపు కుమారస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప,లక్నవరం పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం

- టూరిజం హబ్ గా ములుగు జిల్లా - ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి
- పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి సిఎం ప్రత్యేక చొరవ
- పంచాయితీరాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** రామప్ప,లక్నవరం పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ, రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని ప్రథమస్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని పంచాయితీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామంలో రూ.37 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఎకో ఎత్నిక్ విలేజ్, డెవలప్మెంట్ వర్క్స్ కు ఫౌండేషన్ స్టోన్ ను మంత్రి సీతక్క,రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నానని,వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రాంతాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, లక్నవరం,మేడారం సమ్మక్క సారలమ్మ,బోగత జల పాతం బ్లాక్ బెర్రీ దట్టమైన అటవీ ప్రాంతాలలో పర్యాటకులను ఆకర్షించే విధంగా ఇప్పటికే పలు రకాల పనులను పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ రహదారికి సమీపంలో చేతివృత్తుల వారు వారి వృత్తి పనులను చేసుకొని అమ్మకానికి వీలుగా రూ.37 కోట్ల రూపాయలతో పర్యాటక స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడంతో పాటు హ్యాపీ థియేటర్ నుఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.రామప్పలో రూ.13 కోట్ల రూపాయలతో ఐర్లాండ్ పనులను చేపట్టడం జరుగుతుందని,ములుగు జిల్లాలో పర్యటక హబ్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అన్నారు. లక్నవరంలో మరో రెండు ఐలాండ్ పనులుచేపట్టడమే కాకుండా పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి అదనపు నిధులను తీసుకురావడం జరిగిందని అన్నారు.వచ్చే జనవరి నెలలో జరగనున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని మేడారం ప్రాంతంలో భక్తుల సౌకర్యం కోసం శ్వాశత పనులు చేపట్టడానికి ప్రభుత్వం 150 కోట్ల రూపాయలను కేటాయించిందని,వాటికి సంబంధించిన పనులను త్వరలోనే చేపట్టడం జరుగుతుందని అన్నారు. మేడారం జాతరలోని జంపన్నవాగుపై భక్తులకు అనుకూలంగా రూ.5 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు.రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని అభివృద్ధిలో పర్యాటక ప్రాంతంగా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ..మంత్రి సీతక్క ములుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్రం నుండి నిధులు తీసుకురావడమే కాకుండా కేంద్రం నుండి నిధులను తీసుకువచ్చి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్నరోజులలో ములుగు జిల్లాలో పూర్తిస్థాయిలో పర్యటక ప్రాంతంగా తీర్చి దిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారి శివాజీ,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను భావితరాలకు తెలిసేలా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** బహుజన నాయకుడు, పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను భావితరాలకు తెలిసేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలను బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విచ్చేసి బి.సి.అధికారులు, బి.సి.కులసంఘాలు, ఇతర కులసంఘ నాయకులతో కలిసి సర్దార్ పాపన్న చిత్రపటానికి పూల మాలలు సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లా కవులు, కళాకారులకు నిలయమని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర రచించి భావితరాలకు పుస్తక రూపంలో అందించాలన్నారు. అణగారిన వర్గాల, శ్రమజీవుల కష్టాన్ని దోచుకునే వారిని ఎదిరించి పోరాడి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపించిన మహానీయుడని కొనియాడారు. చైతన్యానికి స్ఫూర్తి నిచ్చిన పోరాట యోధుని గాధలు ప్రతి ఒక్కరికి తెలియలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు సంఘాలన్నీ ఒక్క తాటిపై నిలిచి ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టేందుకు ప్రతిపాదనలు అందించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల్లో భాగంగా గౌడ లబ్ధిదారులకు కాటమయ్య కిట్ లను అందిస్తున్నామని, సామాజిక బాధ్యత గా గుర్తించి దాతలు ముందుకు రావాలన్నారు. జనగామ పట్టణ ముఖద్వారమైన హైదరాబాద్ రోడ్ లో సర్దార్ సర్వాయి పాపన్న తో పాటు బడుగు బలహీన వర్గాల కు అండగా నిలిచిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాట యోధుల చరిత్ర తెలిసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, బిసి కుల సంఘ ప్రతినిధులు ఇతర కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ మహాధర్నాను విజయవంతం చేయాలి

### మండల అధ్యక్షులు ఉడుత రాజేందర్




**నల్లబెల్లి ఆగస్టు 18(ప్రజాజ్యోతి):** పిఆర్‌టియు టీ ఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నల్లబెల్లి మండల శాఖ నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో సిపిఎస్ మహా ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి అనురాధ, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ అంబి వసంత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు ఉడుత రాజేందర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో జరిగే మహా ధర్నాకు ఉపాధ్యాయులంతా హాజరై పాత పెన్షన్ విధానం సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బానోత్ కృష్ణ, రాష్ట్ర బాధ్యులు డి.శ్రీధర్ బాబు, జిల్లా బాధ్యులు కందకట్ల నాగరాజు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## గౌడ సంఘం సామూహిక భవనానికి భూమి పూజ

**రఘునాథపల్లి, ఆగస్టు 18 ( ప్రజాజ్యోతి)**

సోమవారం రోజున ఖిలాసషాపురం గ్రామంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి ఉత్సవాలు బండమీది వెంకన్న అధ్యక్షతన ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు గౌరవ కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆత్మీయ అతిథులుగా జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మారుజోడు రాంబాబు , మాజీ జెడ్పిటిసిలు లింగాల చందర్ రెడ్డి, బొల్లం మనికంట మాజీ ఎంపీటీసీలు,అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ గౌడ సంఘం సామూహిక భవనానికి నిధులు మంజూరు చేశారు. భవన నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ చేసారు.ప్రభుత్వం తరపున ఖిలాషాపురం గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ , బాల్నె రాజయ్య, బండమీది కుమార్,గడ్డం అంజయ్య, బాల్నె వెంకటేశ్వర్లు,రంగు మురళి దూడల కుమార్, భీమగగోని చంద్రయ్య, మీసాల యాదగిరి, బాల్నె విద్యాసాగర్, మీసాల సుధాకర్,మీసాల శేఖర్,నాసగోని పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అట్టహాసంగా కృత్యమేళాను ప్రారంభించిన ఎంఈఓ అనూరాధ

**నల్లబెల్లి ఆగస్టు 18( ప్రజాజ్యోతి):**




నల్లబెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమ వారం కృత్యమేళా నిర్వహించారు. మండ లంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠ శాలల ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్‌ఎంలను ప్రదర్శించారు ఈ మేళాను ఎంఈఓ అనురాధ ప్రారంభించి, టిఎల్‌ఎంలు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచుతాయని అన్నారు పాఠశాలల ఉపాధ్యాయులు టిఎల్‌ఎంల వినియోగంపై వివరిస్తూ ప్రదర్శనలు ఇచ్చారు. ఉత్తమంగా ఎంపికైన పది టిఎల్‌ఎంలను జిల్లా స్థాయి కృత్యమేళాకు పంపనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నల్లబెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వసంత, మేడపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణమూర్తి. ఆయా పాఠశాలల నుండి సబ్జెక్టుకు ఒకరు చొప్పున ఉపాధ్యాయులు. ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

### కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించినా ప్రతిఘటన

# పోరాట పంథాను పురోగ మింప చేద్దాం

#### - సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ శ్రేణులకు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న పిలుపు



**బయ్యారం ఆగస్టు 18 ప్రజా జ్యోతి**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం, వరంగల్, జిల్లాల ఏరియా పరిధిలోని ముఖ్య కార్యకర్తల సదస్సు ఈ రోజున బయ్యారం మండల కేంద్రంలో కామ్రేడ్ బీ రాంసింగ్, కామ్రేడ్ ఎండి షరీపుద్దీన్, గొగ్గేల పాపారావు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ముఖ్య వక్తగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ అశోకన్న పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ చంద్రన్న పార్టీ నిర్మాణ సూత్రాలను ఉల్లంఘించి పార్టీ విచ్ఛిన్నకర చర్యలకు, వ్యక్తిగత నిర్ణయాలకు, విప్లవేతర పనులకు మారి, పార్టీ మనుగడకే ప్రమాదంగా మారాడు. పార్టీ కమిటీల ఫంక్షనింగ్ కు తగిన సమయం ఇవ్వలేని స్థితి ఏర్పడింది. అందుకే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడు అశోకన్న నాయకత్వంలో మూకుమ్మడిగా చంద్రన్న వర్గం కు రాజీనామా చేస్తున్నాము మేము సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గానే కొనసాగుతాం.. గత కొంతకాలంగా చంద్రన్న ఖమ్మం, వరంగల్, ఏరియా కమిటీ పరిధిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ కు, జిల్లా కార్యదర్శులకు తెలియకుండా తిరుగుతూ పార్టీ విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడుతూ ముఠా జనరల్ బాడీలు, ముఠా సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నాడు. పార్టీ నిర్మాణ సూత్రాలను పూర్తిగా చంద్రన్న ఉల్లంఘించాడు, పార్టీకి నేనే సుప్రీం, యావత్ పార్టీపై అథారిటీ నాదే అన్న విధంగా బహిరంగంగా తిరుగుతూ కమిటీలను, నాయకత్వాలను లెక్క చేయకపోవడం తన మాట వినని సభ్యులను పార్టీ కమిటీలనుండి సస్పెండ్ చేస్తూ వస్తున్నాడు. కంచే చేను మేసిన చందంగా కామ్రేడ్ పెద్ద చంద్రన్న వ్యవహార శైలి ఉంది. తనను విమర్శిస్తే కక్షపూరిత విధానాలకు పాల్పడుతూ పార్టీ మనుగడకే పెద్ద ప్రమాదకరంగా పెద్ద చంద్రన్న మారాడు. కనురెప్ప కంటి పాపను కాటేసిన చందంగా పెద్ద చంద్రన్న మారిపోవడంతో పార్టీ నాయకత్వం పార్టీ శ్రేణులు గ్రహించి చంద్రన్నను నిలవేయడం జరిగింది. అయినా చంద్రన్నలో ఎలాంటి మార్పు రాకపోవడంలో చంద్ర పుల్లారెడ్డి రూపొందించినా ప్రతిఘటన పోరాట పంథాను పురోగమింప చేద్దాం అనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నాం. కామ్రేడ్ చంద్రన్న నిజమైన కార్యకర్తలను, నాయకులను వదిలేసి తన స్వలాభాల కోసం పార్టీకి నష్టం చేసిన వ్యక్తులతో స్నేహం చేస్తున్నాడు. కందగట్ల సురేందర్ ( కొత్తగూడెం) నైతికంగా దిగజారి పోయిన వ్యక్తిగా, పది పార్టీలు మారి వచ్చిన వ్యక్తిగా, పార్టీ పేరుతో ఆర్థిక వసూళ్ళ రాయుడుగా మారిన వ్యక్తిని పెద్ద చంద్రన్న సపోర్టు చేయడం ప్రోత్సహించడం, పార్టీ, ప్రజా సంఘాలలో కందగట్ల సురేందర్ కు ప్రమోషన్లు ఇవ్వడం సరైనది కాదని విమర్శిస్తే విమర్శించిన వాళ్లపై కక్షపూరితంగా పెద్ద చంద్రన్న వ్యవహరించడం, ఇలాంటి వ్యక్తులను ఖమ్మం, వరంగల్, ఏరియాలోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోను ఉండటం మూలంగా పెద్ద చంద్రన్న కార్యకర్తలు, నాయకులు దూరమవుతున్నారు. పెద్ద చంద్రన్నకు భజన చేసే వాళ్లను, పెద్ద చంద్రన్న పొగిడే వాళ్లను ఆకాశానికి ఎత్తుతాడు, కష్టపడే కార్యకర్తలను, నాయకులను దూరం పెడతాడు. కామ్రేడ్ అశోక్ కు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యులుగా, కేంద్ర కమిటీ సెంటర్ సభ్యుడుగా ఖమ్మం, వరంగల్ ఏరియా కమిటీ కార్యదర్శిగా పార్టీ మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామ్రేడ్ అశోక్ కు 40 సంవత్సరాలు ఖమ్మం వరంగల్ ఏరియాలో రహస్యంగా దళంలో కొనసాగారు. ఒక ఆదివాసి నిరుపేద కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా పార్టీలో ఎదిగి కామ్రేడ్ అశోక్ కు అన్ని వర్గాల ప్రజల హృదయాలు పొందిన వ్యక్తిగా నిలిచారు. పార్టీ అభివృద్ధి కోసం అహో రాత్రులు కష్టపడ్డారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి సైనికుడిగా కామ్రేడ్ అశోక్ పనిచేశారు. ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంలో కామ్రేడ్ అశోక్ కు తోడ్పడ్డారు. ఖమ్మం వరంగల్ ఉద్యమ నిర్మాణం నిలబెట్టడంలో అశోక్ కృషి మరవలేనిది. కామ్రేడ్ అశోక్ లాంటి నాయకుడిని చంద్రన్న తన స్వలాభాల కోసం దూరం చేయడం అంటే చంద్రన్న పార్టీకి తీరని లోటుగా పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. తెలంగాణలో కామ్రేడ్ అశోక్ కుని చూసే పార్టీ శ్రేణులు పార్టీ తరపున నిలబడ్డారు తప్ప చంద్రన్నని చూసి కాదు. చంద్రన్న ఎవరో ఈ ప్రాంత ప్రజలకు పూర్తిగా తెలియదు. కామ్రేడ్ అశోకన్న ఆదివాసీలు, పేద ప్రజల తరఫున 40 సంవత్సరాలపాటు రహస్య జీవితం గడిపారు. కనుకనే కామ్రేడ్ అశోకన్న వైపునే కార్యకర్తలు నాయకులు నిలబడ్డారు. పెద్ద చంద్రన్న ప్రతిఘటన పోరాట నిర్మాణంకు తన కృషి కంటే విప్లవేతర పనులకే ఎక్కువ సమయం కేటాయిస్తాడు. చంద్రన్న వర్గం పేరుతో విస్తారంగా ప్రచారం కావాలని తను కోరుకుంటాడు. అంటే వ్యక్తి పూజకు చంద్రన్న ప్రియారిటీ ఇస్తాడు. కామ్రేడ్ పెద్ద చంద్రన్నకు విప్లవ సంస్థల ఐక్యత విషయంలో చిత్తశుద్ధి లేదు. భారతదేశంలో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న విప్లవ కారుల మధ్య ఐక్యత అవసరం. గత ఆరు సంవత్సరాలుగా 4 విప్లవ సంస్థల మధ్యన ఐక్యత చర్చలు కొనసాగుతున్నాయి కామ్రేడ్ ముక్తార్ పాషా బ్రతికి ఉన్న కాలం నుండి తన చొరవతో విప్లవకారుల ఐక్యత చర్చలు కొనసాగాయి అనేక విషయాలు ఐక్యత చర్చల విషయంలో ఎందుకు వచ్చాయి అయినా అన్నిటిని పక్కనపెట్టి ప్రజల సమస్యల పరిష్కారం కోసం, రాజ్యం విప్లవ కారులపై కొనసాగిస్తున్న హింసను ఎదుర్కోవడం కోసం ఈ దేశంలో నూతన సమ సమాజం రావడం కోసం విప్లవకారుల మధ్యన ఐక్యత అవసరం అనే అంశంపై ఐక్యత చర్చలు జరుగుతున్నాయి. కానీ ఈ ఐక్యత చర్చలు సజావుగా సాగకుండా, ముందుకు వెళ్లకుండా అవసరం లేని విషయాలను కామ్రేడ్ చంద్రన్న ముందుకు తీసుకొచ్చి విప్లవ కారుల ఐక్యత చర్చలు విఫలం చెందే విధంగా, అనేక ఆటంకాలు కలిగిస్తూ వస్తున్నాడు. కామ్రేడ్ చంద్రన్న విప్లవ సంస్థల మధ్య ఐక్యత విషయంలో వ్యవహరిస్తున్న తీరును గమనిస్తే తనకు ఏమాత్రం కూడా చిత్తశుద్ధి లేదు అనేది ప్రజలకు అర్థమవుతుంది.

**విప్లవ సంస్థల ఐక్యతకు మేము అనుకూలం**

ప్రస్తుతం దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై విప్లవ సంస్థలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది. కనుక విప్లవ సంస్థలు ఒక తాటిపై వచ్చి ఐక్యమై ప్రభుత్వం కొనసాగిస్తున్న రాజ్యహింసకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆ వైపుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా తన వంతు కృషి చేస్తుందని కామ్రేడ్ అశోకన్న ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బానోతు ఊక్లా, ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోలూరి శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్.కె మదార్, కామ్రేడ్ ఆర్ ఎం కోటమ్మ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గొగ్గేల పాపారావు లు మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల, రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, కనుమంత రెడ్డి, భాస్కర్ రెడ్డి, పూనెం చిన్న లింగయ్య, కొండుమూరి వెంకన్న, వంగూరు వెంకన్న, నర్సిరెడ్డి, జిన్న కవిత, జవాజి బాలయ్య, జార్పుల రాంసింగ్, సంకర బుజ్జయ్య, నారాయణ , శివనాయకు, జ్యోతి, ప్రశాంతి, శ్రీదేవి, రామచంద్రు, గణేష్, రాజేష్, పిడిఎస్యు మహబూబా బాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, అరుణోదయ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధిక యూరియా వాడకాన్ని తగ్గించాలి

#### మండల వ్యవసాయ అధికారి రజిత బన్న

**నల్లబెల్లి ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):**



పంటల సాగులో అధిక యూరియా వాడకాన్ని నివారించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి రజిత బన్న సూచించారు ముచ్చింపుల తండా గ్రామపంచాయతీ ఆవరణలో ఏరువాక సాగుబడి రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నానో యూరియా, నానో డి.ఎ.పి. వినియోగం, భూసార పరీక్షలు, సేంద్రియ ఎరువుల వాడకం, పంట మార్పిడి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే రైతు రిజిస్ట్రేషన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ శివకుమార్, రైతులు జే.సాంబయ్య, రంగారెడ్డి పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో శ్రావణ చివరి సోమవారం భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు

**గణపురం (ప్రజాజ్యోతి ఆగస్టు 18**



గణపురం మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలోని శ్రీ రామ లింగేశ్వర సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాసం చివరి సోమవారం ఆలయ ప్రాంగణంలో శివనామస్మరణతో మార్మోగుతుంది. తెల్లవారు జాము నుండే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహిస్తూ మొక్కులు, చెల్లించుకుంటున్నారు.ఆలయాన్ని ప్రత్యేక అలంకరణలో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.భక్తులు ఎంతో నియమ నిష్ఠలతో స్వామి వారి సేవలో పాల్గొని ఈశ్వరుని కృపకు పాత్రులు అవుతున్నారు. ఆలయ అర్చకులుబలబత్తులరాజ్‌కుమార్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ పూజలు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 18**



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం చివరి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందీశ్వరునికి పూలమాలలు సమర్పించి వార్షికోత్సవం సందర్భంగా పూజ లు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సిఐ నరేష్ కుమార్ ను కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## స్వదేశీ పరిపాలన కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**పాలకుర్తి ఆగస్టు18/ ప్రజా జ్యోతి**



స్వదేశీ పరిపాలన కోసం పోరాడి తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం పేద ప్రజల అనుచితివేతకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు గర్వపడే పాపన్నగౌడ్ అని అన్నారు. స్వదేశీ పరిపాలన కోసం పోరాటం చేసి తెలంగాణ చరిత్రలో స్థానాన్ని సంపాదిం చిన మహానుభావుడు సర్దార్‌సర్వాయి పాపన్నని పేర్కొన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఘనంగా నందీశ్వరుని 2వ వార్షికోత్సవం

**- గణపేశ్వరునికి నందీశ్వరుడి కి రుద్రాభిషేకం - స్వామివారికి బిల్వార్చన**

**- శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు**





**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 18**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం చివరి సోమవారం నందీశ్వరుని రెండవ వార్షికోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ లు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. 2023 ఆగస్టు 18 న నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతుల ఆధ్వర్యంలో నందీశ్వరుని ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం రెండవ వార్షికోత్సవం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వరునికి రుద్రాభిషేకం త్రివేణి సంగమం జలాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి నందీశ్వరుని వార్షికోత్సవంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు. ఆలయంలో నందీశ్వరుని ప్రతిష్టించిన నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# కేంద్ర పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరిక

**బీజేపీ మన్నెగూడెంలో చేరిక - పార్టీ పటిష్టతకు బలం**





**డోర్నకల్ ప్రజాజ్యోతి ఆగస్టు 18**
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చేపట్టిన కార్యక్రమాలు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన యువకులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు. మండల ఉపాధ్యక్షుడు జోగి వీరాంజనేయులు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ సీతారాం నాయక్, బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షురాలు గూగులోత్ దేవిక, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, ఆధ్వర్యంలో సీరోల్ మండలం మన్నె గూడెం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బీజేపీలో చేరడం మండల రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. పార్టీ కండువాలు కప్పి సాగరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుల చేతుల మీదుగా వీరు పార్టీలోకి ఆహ్వానించబడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని, ప్రజలు బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమానికి నియోజవర్గ బిజెపి నాయకులు గుగులోత్ శంకర్ నాయక్, రావనబోయిన వీరబాబు, మండల మహిళా అధ్యక్షురాలు వెంకటనర్సమ్మ, సామల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు జోగి రమేష్, బాధవత్ రమేష్,విజయ,పద్మ,తేజవత్ వెంకన్న, సామల సతీష్ ,సామల వెంకటేష్, భూక్య శ్రీను, కృష్ణ, సుధాకర్, బాలు, భాస్కర్, వెంకటేష్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. యువకుల చేరికతో మండలంలో పార్టీ మరింత పటిష్టంగా మారుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భవిష్యత్తు తరాలకు మెరుగైన విద్య అందించాలి

**- 6నెలలో ఖిలషాపూర్ ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలు మారుతాయి - ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**రఘునాథపల్లి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)**
పాఠశాల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి.విద్యతోనే అన్ని సమస్యలకు పరిష్కారం. భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య అందించాలి. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేయాలి. ఉపాధ్యాయులు మారుతున్నప్రమాణాలకుఅనుగుణంగా అప్ గ్రేడ్ కావాలి.తెలంగాణ గడ్డమీద పుట్టిగొప్ప బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న. ఆయన పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుంది.బహుజనులకు న్యాయం జరగలానే బిసి కుల గణన.బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని చట్ట సభలలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం బీజేపీ ప్రభుత్వానికి ఇష్టం లేదు.దేశ వ్యాప్తంగా బిసి కుల గణన చేసి 42శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది ఒక గొప్ప బహుజన నాయకునికి జన్మనిచ్చిన గ్రామం ఖిలషాపూర్ గ్రామం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజీ, డిసిసి కార్యదర్శి మంద రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్, మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, కాంగ్రెస్ మండల నాయకులు గాదె మహేందర్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జీడికంటి రాజ్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎడెల్లి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# పాలకుర్తి లో టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పాలకుర్తి ఆగస్టు 18 ప్రజాజ్యోతి**



మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, టిపిసిసి ఉపాధ్యక్షులు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులు అభిమానులు కార్యకర్తలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి శాలువలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ (మా అత్తగారు) కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ ప్రజలు నా కుటుంబ సభ్యులని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశీస్సులు పొందుతున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆయు రారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరు కుంటున్నాను. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు జలగం కుమార్, గాదపాక భాస్కర్, మాజీ సర్పంచ్ యాకాంత రావు, ఎంపీటీసీ పుష్పలీల, బైరి భార్గవ్, గోనె మహేందర్ రెడ్డి, భాస్కర్, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, ఎండి సలీం, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, గడ్డ వెంకన్న, కామారం సునీల్, ఎండి నజీర్, కత్తుల బిక్షపతి, ఆకుల నాగరాజు, నల్ల మాస రమేష్, నారగోని ఎల్లయ్య, సలేంద్ర శ్రీనివాస్, ఎండి యాకూబ్ ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు తక్షణమే పరిష్కారం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :**



ప్రజా సమస్యలకు తక్షణమే పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమ వారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే పురస్కరించుకొని ప్రజావాణి కార్యక్ర మంలో 34 దరఖాస్తులను స్వీకరిం చారు. అందులో కొన్ని దరఖాస్తులు ఈ విధంగా ఉన్నాయి. జనగామ మండలం చౌడారం గ్రామంలోని యాసారపు రవి తన దరఖాస్తు అందిస్తూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. చిల్పూర్ మండలం పల్లగుట్టకు చెందిన దారా ఝాన్సీ తన దరఖాస్తు అందిస్తూ భర్త చనిపోయారని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని కూలీ పనుల పైనే జీవిస్తున్నందున డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. దేవరుప్పల మండలం రామచంద్రాపురం గ్రామంలో 2022-23 లో ఐదు లక్షలతో డ్రైనేజీ నాసిరకం పనులతో నిర్మించినందున కూలిపోయిందని నాణ్యత ప్రమాణాలపై పర్యవేక్షణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సుధాకర్ రెడ్డి ఇన్నారెడ్డి రమేష్ సోమాజి ఆంజనేయులు తదితరులు ఫిర్యాదు చేశారు. లింగాల ఘనపూర్ మండలంలోని కుందారం కు చెందిన పాలమాకుల అంజయ్య సర్వేనెంబర్ 145 లోని తనకు రావలసిన వ్యవసాయ భూమిని తన అన్న పట్టా చేయించుకున్నారని తనకు న్యాయం చేకూర్చాలని దరఖాస్తు అందించారు. గోపరాజు పల్లి కి చెందిన పిడుగు ఆశీర్వాదం తన పంట పొలంలోకి మోరి లోని నీరు వచ్చి నష్టం జరుగుతున్నదని తనకు తగిన న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తిని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు జారీ చేస్తూ సమగ్రవివరాలు సేకరించి పరిష్కరించనున్నట్లు తెలియజేశారు. ఈ గ్రీవెన్స్ డే లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డిఓ గోపిరామ్, డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, కొమరయ్య, డిఆర్డిఓ వసంత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో మత్తడి పోస్తున్న రంగాయ చెరువు

### సంతోషం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు

నల్లబెల్లి ఆగస్టు18 (ప్రజా జ్యోతి)



నల్లబెల్లి మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో రంగయ్య చెరువు నిండి సోమవారం మత్తడిపోస్తున్నది ఎగువ ప్రాంతాల చెరువులు కుంటలు నిండి భారీగా వరద నీరు చేరడంతో చెరువు మత్తడిపోస్తోంది దీంతో మండలంలో చెరువు కింద ఉన్న 1,600 ఎకరాల అధికారిక ఆయకట్టుకు సాగునీరు అందే పరిస్థితి ఏర్పడింది రంగాయ చెరువు మండల రైతులకు వరప్రదాయని అని స్థానికులు తెలిపారు సాగునీటి సమస్య తీరనున్నందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలవ్యాప్తంగా రైతుల ముఖాల్లో ఆనందంతో చెరువు కట్ట వద్ద సందడి చేస్తున్నారు.

## సదరం క్యాంపులకు మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :

సదరం యుడిఐడి క్యాంపులలో పాల్గొనే దివ్యాంగులు ఈనెల 22 వ తేదీనుండి మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత తెలిపారు. 22వ తేదీ నుండి 29వ తేదీ వరకు లెప్రసీ, యాసిడ్ బాధితులు, వినికిడి లోపం ,కంటి చూపు కోల్పోయిన వారు, తల సేమియా, నరాల బలహీనత తదితర రుగ్మతలతో బాధపడుతున్న దివ్యాంగులకు 160 కొత్త స్లాట్లు కాగా 60 రెన్యువల్ ఉన్నాయని మొత్తంగా 220 ఉన్నట్లు తెలియజేశారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి ఫోన్ నెంబర్ కి మెసేజ్ రావడం జరుగుతుందని మెసేజ్ వచ్చిన తేదీలలో ప్రభుత్వ ఆసుపత్రి లోని యూ డి ఐ డి సదరం క్యాంపు హాజరుకావాలని తెలిపారు ఇతర వివరాలకు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 8008202287 ను సంప్రదించాలన్నారు.

## పాత పెన్షన్ సాధనకై పిఆర్ టియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్

బయ్యారం, ఆగస్టు 18. ప్రజా జ్యోతి.



పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పిఆర్‌టియు బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సిపిఎస్ నూతన పెన్షన్ విధానాన్ని అంతం చేసే గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం బయ్యారం బాలికల ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ దగ్గర జరిగే సిపిఎస్ అంతం కొరకు మహా ధర్నాకు ఉద్యోగ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని,పాత పెన్షన్ విధానం ఓపిఎస్ సాధనే మన లక్ష్యంగా అందరూ కదిలి రావాలని ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మోహన్ నాయక్ పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో నీలం శ్రీనివాస్,గాయత్రి, సుధాకర్,సునీత, టిఎస్ సిపిఎస్ ఈయు అధ్యక్షులు రవీందర్,ప్రధాన కార్యదర్శి దస్తగిరి,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోదకాలు నివారణకు మందులు పంపిణీ

బయ్యారం,ఆగస్టు 18 ప్రజా జ్యోతి



జాతీయ బోదకాలు నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో బోదకాలు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం. భూలి బోదకాలు నివారణ మాత్రల ఉపయోగాల గురించి ప్రజలకు వివరించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని కోరారు. దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని కోరారు. దోమతెరలు వాడాలన్నారు. ముందు జాగ్రత్తగా డీఇసీ,హైవర్ మెక్టిన్,ఆల్బెండజోల్ మాత్రలను మింగటం వల్ల ఈ వ్యాధి రాదన్నారు. ఈ మాత్రల పంపిణీ కార్యక్రమం ఆగస్టు 25వ తేదీ వరకు ఉంటుందని, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఈ మాత్రలను ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో యువశక్తి చేరిక.. పార్టీ పటిష్టతకు బలం

### మండల పార్టీ అధ్యక్షులు నాయిని అనూష-అశోక్

నెక్కొండ ప్రజాజ్యోతి ఆగస్టు 18

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చేపట్టిన కార్యక్రమాలు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన యువకులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు. దీనిలో భాగంగా, నెక్కొండ మండలం రక్మీ తండాకు చెందిన పది మంది యువకులు బీజేపీలో చేరడం మండల రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. పార్టీ కండువాలు కప్పుకున్న యువకులలో మాలోత్ ప్రవీణ్, మాలోత్ ధర్మ సాగర్, మాలోత్ నవీన్, మాలోత్ భాస్కర్, మాలోత్ చరణ్, మాలోత్ హరి కృష్ణ, మాలోత్ సంతోష్, మాలోత్ మహేష్, మాలోత్ హరి ఉన్నారు. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా వీరు పార్టీలోకి ఆహ్వానించ బడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని, ప్రజలు బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ



అభ్యర్థులను గెలిపించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆయన యువ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు నాయిని అనూష-అశోక్, మండల ఉపాధ్యక్షులు కాసుల రంజిత్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్య క్షులు దామచర్ల రామారావు, ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగో పాల్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సింగిల్ మోహన్ రెడ్డి, రావుల వెంకన్న, మల్లం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. యువకుల చేరికతో మండలంలో పార్టీ మరింత పటిష్టంగా మారుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజా వాణికి 92 ఫిర్యాదులు : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత నిస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 92 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 33, జిడబ్ల్యూఎంసీ 18, గృహ నిర్మాణ శాఖ 9, వైద్య ఆరోగ్య, విద్య శాఖకు 4 చొప్పున, ఇతర శాఖలకు సంబంధించినవి 24 ఫిర్యాదులు అందాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు మానవతా దృక్పథంతో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరిం చాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియ జేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ వాతావరణ శాఖ జిల్లాకు ఆరేంజ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, రోడ్లు మరియు రవాణా, వైద్య ఆరోగ్య శాఖల జిల్లా అధికారులు శాఖల వారిగా అంతర్గత సమావేశాలు నిర్వహించుకొని పరిస్థితుల కనుగుణంగా సమన్వయం తో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఏఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబ శివరావు, డిడబ్ల్యూఓ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు

# చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :

సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావులతో కలిసి యూరియా, ఎరువుల లభ్యతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ లక్షా ఆరవై వేల మంది రైతులకు సరిపడా 20 వేల 588 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు కేటాయించగా ఇప్పటి వరకు 19 వేల 545 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని ఇంకా ప్రైవేటు పిఏసిఎస్ లో వెయ్యి 43 మెట్రిక్ టన్నుల యూరియా నిలువ ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రైవేటు, పిఏసిఎస్ సెంటర్ నిర్వాహకులు యూరియా కొరత సృష్టించినట్లు చర్యలు తప్పవని సెంటర్లపై వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయి అధికారులు నిరతరం పర్యవేక్షించి నివేధికలు




సమర్పించాలని ఆదేశించడం జరిగింద న్నారు జిల్లాలోని తాహసిల్దార్లు ఎంపిడివోలు మండల ప్రత్యేక అధికారులు పోలీసు అధికారులు యూరియా వాడకం మరియు నిలువలపై పర్యవేక్షణ చేసి రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరిపడా యూరియా నిల్వలు సరఫరా సాఫీగా జరగాలి

**సన్న చిన్న కారు రైతులకు మొదటి ప్రాధాన్యం రిజిస్టర్ లు అప్డేట్ ఉండాలి**

**నిరంతర పర్యవేక్షణ ముఖ్యం యూరియా నిల్వల పైన సమాచారం ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేదని, సరిపడా నిల్వలు ఉన్నాయని, అధికారులు ప్రతీ రోజూ క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా 1273.935 మెట్రిక్ టన్నులు, డీఏపీ (డై అమోనియం ఫాస్పేట్): 245.65 మెట్రిక్ టన్నులు, ఎం.ఓ.పి. (మ్యూరేట్ ఆఫ్ పొటాష్): 393.25 మెట్రిక్ టన్నులు, ఎస్.ఎస్.పి. (సింగిల్ సూపర్ ఫాస్పేట్) 386.77 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ (నైట్రోజన్ ఫాస్పరస్, పొటాష్): 3404.597 మెట్రిక్ టన్నులు, జిల్లా వ్యాప్తంగా మొత్తం ఎరువుల నిల్వ 501.187 మెట్రిక్ టన్నులు హోల్సేల్ వ్యాపారుల వద్ద, 3953.725 మెట్రిక్ టన్నులు రిటైలర్ల వద్ద, 1054.25 మెట్రిక్ టన్నులు సొసైటీల వద్ద, 203.64 మెట్రిక్ టన్నులు టీ.ఎస్. మార్క్ఫెడ్ వద్ద నిల్వలు ఉన్నాయని, మొత్తం కలిపి 5815.14 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవన్నీ రైతులకు సరిగ్గా సరఫరా అయ్యేల నిరంతర పర్యవేక్షణ జరగాలన్నారు. ఏ మండలం లో ఎంత స్టాక్ ఉందనే సమాచారం రైతులకు తెలపాలన్నారు. ఒకే షాప్ దగ్గర క్రౌడ్ కాకుండా రైతులు ఇబ్బంది పడకుండా యూరియా కొనుగోలు చేసుకునేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సన్న, చిన్న కారు రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని రైతులు ఆందోళన చెందకుండ యూరియా సరఫరా సాఫీగా సాగేలా చూడాలన్నారు. అనంతరం జనగామ పట్టణం లోని వివిధ ఫర్టిలైజర్ షాప్ లను, గోదాం లను డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తనిఖీ చేసి రిజిస్టర్ లను అప్ డేట్ గా పెడుతున్నారా లేదాని రైతు కు ఎన్ని బస్తాలు అమ్ముతున్నారు, నమోదు చేసిన వివరాలు సరైనవ లేదా అని రిజిస్టర్ లో నమోదు చేసిన ఫోన్ నెంబర్ లకు ఫోన్ చేపించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరికైన ఇబ్బంది కలిగితే మండల వ్యవసాయ అధికారి లేదా విస్తరణ అధికారిని సంప్రదించాల్సన్నారు. యూరియా కొనుగోలు విషయంలో ఫిర్యాదులు ఇవ్వదలిచిన వారు 8977745512 ఫోన్ నెంబర్ కి సంప్రదించాలన్నారు. అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేసి సహకరించాలన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరమైన ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయన్నారు. కేవలం యూరియానే కాకుండా నత్రజని ఆధారిత కాంప్లెక్స్ ఎరువులను, నానో యూరియాను కూడా వాడవలసిందిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మండలాల వారీగా యూరియా నిల్వల వివరాలు బచ్చన్నపేట 10.516 మెట్రిక్ టన్నులు, చిల్పూర్ 82.29, దేవరుప్పుల 181.335, ఘన్పూర్ స్టేషన్ 172.545, జనగామ 155.32, కొడకండ్ల 56.745, లింగాల ఘన్పూర్ 99.375, నర్మెట్ట 74.295 పాలకుర్తి 80.405, రఘునాథ్పల్లి 192.457, తరిగొప్పుల 21.51, జఫర్గఢ్ 69.93, ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి, ఏడిఏ, ఏఈఓ లు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు

**- యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 18, (ప్రజా జ్యోతి):** వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ముల్కనూర్ లో స్పాట్ అడ్మిషన్లు

**భీమదేవరపల్లి ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** మండలంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 6 నుండి 10వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేయుటకు బుధవారం అనగా తేది 20/08/2025 రోజున స్పాట్ అడ్మిషన్లు నిర్వహించ బడుతాయని ప్రిన్సిపాల్ రెహ్మాన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో సంప్రదించగలరని మనవి. 9నుండి ఇంటర్ వరకు చదివే విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం కలదు.

## ఎస్.ఆర్ యూనివర్సిటీ విద్యార్థులచే విత్తన శుద్ధి ప్రదర్శన

**పాథాలజీ కోర్స్ ఇన్‌చార్జ్ డాక్టర్ గిరీష పర్యవేక్షణలో**



**ఎల్కతుర్తి ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని గోపాలపూర్ గ్రామంలో ఎస్.ఆర్ యూనివర్సిటీ విద్యార్థులు జి.నేహా, ఆర్.గగన, ఆర్.అక్షయ, టీ.శివాని, ఎం.సంహిత కలిసి విత్తన శుద్ధి పై ప్రదర్శన నిర్వహించారు.ఈకార్యక్రమండీన్డాక్టర్ భూపాల్ రాజ్ మార్గదర్శ కత్వంలో,రా వెప్ గ్రామ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకర్ రెడ్డి పాథాలజీ కోర్స్ ఇన్‌చార్జ్ డాక్టర్ గిరీష గారి పర్యవేక్షణలో జరిగింది. ఈ యొక్క ప్రదర్శనలో కార్బెండాజిం(12%) మాంకోజెబ్(63%) డబ్ల్యూ పి (పొలిసీ) రసాయనాన్ని కిలో విత్తనానికి 4 గ్రాములు మరియు ట్రైకోడెర్మా బయోఫర్టిలైజర్ను కిలో విత్తనానికి 5 గ్రాములు ఉపయోగించి విత్తన శుద్ధి నిర్వహించారు. విత్తన శుద్ధి ద్వారా మొలక దశలో మరియు నర్సరీ దశలో కీటకాలు, వ్యాధుల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి

**ఎల్కతుర్తి ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకొని ఎల్కతుర్తి మండలం తిమ్మాపురం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసే సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. బడుగులను ఐక్యం చేసి, ప్రత్యేక సైన్యం ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను జయించిన సర్దార్ పాపన్నను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.దొరలు, పెత్తందార్ల ఆదిపత్యానికి, అణచివేతకు ఎదురొడ్డి పోరాడిన వీరుడు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిత్యం పరితపించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు,



**శాయంపేట ఆగస్టు 18 ప్రజా జ్యోతి :** రోడ్డుపై ఆగి ఉన్న లా రీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాలు ప్రకారం హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం వద్ద జాతీయ రహదారిపై లారీ రోడ్డుపై నిలపడంతో వరంగల్ నుండి కాళేశ్వరం వెళ్తున్న భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టిసి ఎక్స్ ప్రెస్ బస్సు లారీని బలంగా ఢీ కొట్టింది. దీంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగ పదకొండు మందికి స్వల్పగాయాలు అయ్యాయి, గాయాలైన వారిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆర్టీసీ బస్సులో 36 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. కేసుని నమోదు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ఆపరేషన్ కగారును నిలిపివేయాలి

## వరంగల్ బహిరంగ సభ కరపత్రం,పోస్టర్ ఆవిష్కరణ



**భీమదేవరపల్లి ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 24 ఈ న అంబేద్కర్ భవన్ వరంగల్లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ... ఉమ్మడి హనుమకొండ, వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలం లోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వేదిక జిల్లా కో కన్వీనర్ కొత్తూరు ఇంద్రసేన ఆధ్వర్యంలో కరపత్రం, పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంద్రసేన మాట్లాడుతూ మధ్య భారత దేశంలో ఆదివాసీల యొక్క హత్యాకాండను నిర సిస్తూ ఆపరేషన్ కగారును నిలిపివేసి పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని, తక్షణమే కాలుపుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి గ్రామ అధ్యక్షులు కోన భరత్ మాట్లాడుతూ 1/70 యాక్ట్ అమలు చేయాలన్నారు. మండల జేఏసీ నాయకులు ద్యగల సారయ్య మాట్లాడుతూ అటవీ హక్కుల పరిరక్షణ చట్టం పెస చట్టం గ్రామసభ తీర్మానాలు అమరుచాలని ఆదివాసులను చంపే హక్కు ఎవరికీ లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాయొద్దని అన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గొల్లూర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ సంపదపై హక్కు కొంతమంది కార్పోరేట్లకు మాత్రమే లేదని ఈ దేశ సంపద దేశ ప్రజలందరిదని అన్నారు. ఆగస్టు 24వ తేదీన అంబేద్కర్ భవన్ హనుమకొండలో వరంగల్ ఆదివాసి హక్కుల సంఘీభావ పోరాట వేదిక నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యార్థులు మేధావులు కార్మికులు కర్షకులు మహిళా దళిత సంఘాలు అందరు కూడా పాల్గొని సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి జేఏసీ నాయకులు భారత రాష్ట్ర సమితి మాణిక్యపుర్ గ్రామ అధ్యక్షులు కోన భరత్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం బొల్లంపల్లి రాజు , సిపిఐ మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్,తెలంగాణ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి జగన్, తెలంగాణ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, తెలంగాణ రైతాంగ సమితి డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, తెలంగాణ రైతాంగ సమితి మండల కన్వీనర్ గజ్జి శ్రీనివాస్, బంధుమిత్రుల సంఘం నాయకులు గజవెల్లి మురళి. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గడిపే బిక్షపతి. తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిందాల అంజి. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు చేరాలు,ఏ పాల్గొన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ వరంగల్ అనుమకొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పెట్టం కుమారస్వామి, మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ పాటించాలని శాంతి చర్చలు వెంటనే జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సమితి జిల్లా నాయకులు వనపర్తి రాజన్న మాట్లాడుతూ అడవి బిడ్డల్ని ఆదివాసుల్ని అకారణంగా చంపదని మారణ హెూమాన్ని తక్షణమే ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి: ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** మండలంలోని కొత్తకొండ గ్రామంలో గౌడ సంఘంలో సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ మన తెలంగాణ ప్రాంతంలో ఒక సామాన్య గీత కార్మిక కుటుంబంలో పుట్టి బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకతాటిపై తెచ్చి ఆనాడు అరాచక పరిపాలన కొనసాగిస్తున్న మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి ఒక సైన్యాన్ని ఏర్పరచుకొని మొగల్ రాజులను తుది ముట్టించి గోల్కొండకోట ను ఏలిన మన గౌడ సామాజిక వర్గ రాజు ,చక్రవర్తి మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ప్రస్తుతం బహుజన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటే ఒకే ఒక మార్గం పాపన్న జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవడమే సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా పాపన్న ఆశయాలను పాపన్న పోరాట స్ఫూర్తి నీ గుర్తించి తెలంగాణ రాష్ట్రం సచివాలయం ముందు పాపన్న విగ్రహానికి భూమి పూజ చేయడం జరిగిందని, ఇది మన గౌడ జాతికి గర్వకారణం ప్రతి ఒక్క గౌడ సామాజిక వ్యక్తి గర్వంగా చెప్పుకునే రోజు పాపన్న చెప్పిన విధంగా అతని ఆశయాలను కొనసాగిస్తూ



ఐక్యంగా ముందుకు వెళ్లి మన గౌడ కులంని , బహుజన వర్గాలను ముందుకు తీసుకెళ్లడమే మనం పాపన్నకిచ్చే నిజమైన నివాళి అన్నారు. చత్రపతి శివాజీని కొలుస్తాం కానీ చత్రపతి శివాజీ కన్నా ముందు గొరిల్లా యుద్ధాలను చేసి అందరికి నేర్పించి చత్రపతి శివాజీకి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి మన సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఒగలవేన కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు పూదరి కుమార్ , కార్యదర్శి కోతి రవీందర్, బైరి అశోక్ , పూదరి రవీందర్, బుర్ర సమ్మయ్య ,బైరి అమృత , తాళ్ల జయంత్, దూడల సంపత్ , మంద రమేష్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 18, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా పలువురు అధికారులు, గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



సాధించిన ఘనతను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డివో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి



**శాయంపేట ఆగస్టు 15 ప్రజాజ్యోతి:** ప్రతి ఖాతాదారుడు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకులో ఖాతా లేని వారి ఖాతా పొందాలని ఎస్బిఐ అకౌంటెంట్ విజయ్ అన్నారు. సోమవారం మండలంలోని నరసింహుల పల్లె గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం పరకాల వారి ఆధ్వర్యంలో జన సురక్ష క్యాంపు నిర్వహించారు. ఇందులో భాగంగా సామాజిక భద్రత పథకాల పైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా అవసరం అని బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు కేవైసీ అప్డేట్ చేసుకోవాలని ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులకు తమకు సంబంధించిన ఖాతా వివరాలను,అదేవిధంగా ఓటీపీ ఎవరికి షేర్ చేయవద్దని, సైబర్ నేరల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఒకవేళ సైబర్ క్రైమ్ జరిగినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కంప్లైంట్ చేయొచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ మారేపల్లి విజయ్ కుమార్, పెండల ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి

**ఎల్కతుర్తి ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)**



ఎల్కతుర్తి మండలం వీరనారయణపూర్ గ్రామం శ్రీ శ్రీ శ్రీ రేణుక ఏల్లమ్మ తల్లి ఆలయం వద్ద గౌడ కులస్తులు అందరూ కలిసి బహుజన విప్లవ వీరుడు, గోల్కొండ మహారాజ్, శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం చుట్టూ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు, నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. బడుగులను ఐక్యం చేసి, ప్రత్యేక సైన్యం ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను జయించిన సర్దార్ పాపన్నను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దొరలు, పెత్తందార్ల ఆదిపత్యానికి, అణచివేతకు ఎదురొడ్డి పోరాడిన వీరుడు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిత్యం పరితపించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కమిటీతో పాటు గౌడ కుల భాందవులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామ ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు

**హసన్పర్తి, ఆగస్టు-18(ప్రజాజ్యోతి):**




నాగారం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) హసన్పర్తి మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు డిమాండ్ చేశారు. సోమవారం నాగారం గ్రామపంచాయతీ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం గ్రామ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుమ్మడిరాజుల రాములు మాట్లాడుతూ... విద్యుత్ లో వోల్టేజ్ సమస్యతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే విద్యుత్ శాఖ స్పందించాలన్నారు. దోమల మందు కేవలం ప్రధాన రోడ్లపైనే పిచికారీ చేస్తున్నారని, లోపలి వీధుల్లో నిర్లక్ష్యం వహించడం వల్ల డెంగ్యూ, వైరల్ జ్వరాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ప్రతిరోజూ రావాల్సిన స్వచ్ఛ భారత్ చెత్తబండి రాకపోవడం వల్ల చెత్త గుట్టలు పేరుకుని దోమల వృద్ధి కేంద్రాలుగా మారాయని, డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత, పార్టీ సభ్యులు ఎం.డి. అనీఫా, జె. శ్రీను, అజీమా, శ్రీవాణి, సమ్మయ్య, ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.